PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

## విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు

బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక

భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి

ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ

'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

విశాఖ

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 62 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు శనివారం 06జూన్ 2026 వెల -3 పేజీలు -8

# రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం

## స్వచ్ఛతకు, పచ్చదనానికి ఏయూ ఆదర్శం కావాలి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతన్న సీఎం చంద్రబాబు


ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూలో మొక్క నాటిన సీఎం

స్టీల్ సిటీలో సీఎం సైకిల్ సవారీ - ఐదున్నర కి.మీ. ప్రయాణం

2

విశాఖపట్నం





## ఏపీతో చర్చలు జరుగుతున్నాయి.. ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం: రేవంత్ రెడ్డి

పాలమూరు ప్రాజెక్టును సందర్శించిన రేవంత్ రెడ్డి

ఏపీతో సమస్యల పరిష్కారికే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడి

బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యానికి గురైందని విమర్శ



2

## జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్ ఎంపిక

## పదవిగా కాదు బాధ్యతగా భావిస్తాను: లింగమనేని రమేష్

మద్దతిచ్చిన పవన్, మోదీ, చంద్రబాబులకు కృతజ్ఞతలు

రాజ్యసభలో సామాన్యుడి గొంతును వినిపిస్తానని హామీ

రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టీకరణ



మంగళగిరి

2

## 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం

మహిళలు, చిన్నారులతో కలసి స్వయంగా విత్తన బంతులు తయారు చేసిన పవన్ కళ్యాణ్

డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే ప్రక్రియను వీక్షించిన ఉప ముఖ్యమంత్రివర్యులు

ఎన్టీఆర్ జిల్లా/ మూలపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎన్టీఆర్ జిల్లా, మూలపాడులో శుక్రవారం ఉదయం బటర్ ఫ్లై పార్క్ లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ప్రజా

2



## ఇది ఏఐ తయారు చేసిన వ్యాక్సిన్... ప్రపంచంలో ఇదే మొదటిసారి!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో యూనివర్సల్ వ్యాక్సిన్ రూపకల్పన

తొలి దశ క్లినికల్ ట్రయల్స్‌లో సానుకూల ఫలితాలు

అన్ని రకాల కరోనా వైరస్‌ల నుంచి రక్షణ కల్పించేలా పరిశోధన

భవిష్యత్ మహమ్మారులను అడ్డుకోవడమే లక్ష్యమని శాస్త్రవేత్తల వెల్లడి

ఢిల్లీ

వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరో మైలురాయిని అధిగమించింది. ఏఐ సహాయంతో రూపొందించిన ప్రపంచపు తొలి వ్యాక్సిన్, ప్రాథమిక దశ మానవ ప్రయోగాల్లో (క్లినికల్ ట్రయల్స్) విజయవంతమైంది. భవిష్యత్తులో సంభవించే మహమ్మారులను సమర్థంగా ఎదుర్కొనే దిశగా ఇది ఒక కీలక పరిణామమని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పరిశోధకులు ప్రకటించారు.



'జూజువాజ-రూ' పేరుతో పిలిచే ఈ నూతన వ్యాక్సిన్‌ను తొలి దశలో భాగంగా 39 మంది ఆరోగ్యవంతులపై పరీక్షించారు. ఈ ప్రయోగాల్లో వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమని తేలిందని, వలంటీర్లలో ఎలాంటి తీవ్రమైన దుష్ప్రభావాలు తలెత్తలేదని శాస్త్రవేత్తలు వెల్లడించారు. కరోనా వైరస్ కుటుంబంలోని అన్ని రకాల వేరియంట్లను దీటుగా ఎదుర్కొనేలా రోగనిరోధక వ్యవస్థను సిద్ధం చేసే 'సూపర్-యాంటిజెన్'ను ఏఐ ద్వారా అభివృద్ధి చేశారు. వైరస్‌ల

2

## వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం

కర్ణాటక నుంచి మూడు స్థానాలను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం

షర్మిలకు టికెట్ దక్కకపోవడంతో అభిమానుల నిరాశ

కర్ణాటక

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా జోరుగా సాగిన ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాలో షర్మిలకు చోటు దక్కలేదు. కర్ణాటక నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలను భర్తీ చేసే క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది.



కర్ణాటక కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు వీరే:

మల్లికార్జున్ ఖర్గే: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు

పవన్ ఖేడా: ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి.

2

# రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం స్వచ్ఛతకు, పచ్చదనానికి ఏయూ ఆదర్శం కావాలి

రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రోజురోజుకూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని... ఓవైపు విపరీతమైన ఎండలు, లేదంటే తుఫానులు వస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు దీనికి హాజరయ్యారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి మొక్క నాటారు. తిరుమల తరహాలో ఏయూ క్యాంపస్‌లోనూ గ్రీనరీ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం క్యాంపస్‌లో 25 శాతమే గ్రీనరీ ఉందని... దీనిని 50 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలంటూ ఏయూ వీసీని సీఎం ఆదేశించారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ... ‘స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణానికి ఏయూ క్యాంపస్ ఆదర్శంగా మారాలి. నెట్ జీరో క్యాంపస్‌గా ఏయూను నిలపాలి. ఆంధ్ర యూనివర్శిటీకి 450 ఎకరాల సువిశాల క్యాంపస్ ఉంది. ఖాళీ ప్రదేశాల్లో చెట్లు పెంచడంతో పాటు... బిల్డింగుల మీద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. క్యాంపస్‌కు అవసరమైన విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. ఇప్పటికే రూ.5,18,000 విలువైన విద్యుత్ ఆదా అయింది. క్యాంపస్ ను బయో డైవర్శిటీ పార్కుగా తీర్చిదిద్దాలి. హాస్టళ్లు, కాలేజీల నుంచి వచ్చే చెత్త, చెట్ల ఆకులను కంపోస్ట్‌గా మార్చాలి. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, వ్యర్థాల నుంచి బయో గ్యాస్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలి. వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేపట్టాలి. క్యాంపస్ నుంచి ఒక్క చుక్క నీరు కూడా బయటకు వెళ్లకూడదు. శుద్ధి చేసిన నీటిని చెట్లకు ఉపయోగించాలి. పీఎన్జీ, ఎలక్ట్రికల్ స్టవ్స్ వంటలకు వినియోగించుకోవాలి. నెట్ జీరో విధానం అమలు చేయడానికి ప్రొఫెసర్స్ టీం ఏర్పాటు చేయాలి. పర్యావరణానికి సంబంధించి విద్యార్థులకు ఏయూ క్యాంపస్ ఓ నాలెడ్జ్ హబ్‌గా తయారవ్వాలి. ప్రపంచంలోని టాప్ నాలెడ్జ్ వర్సిటీల సరసన ఏయూను నిలపాలి. క్యాంపస్ లోపల ఎలక్ట్రికల్ సైకిళ్లను అందుబాటులోకి తీసుకురావాలి.’ అన్నారు.

లివిశాఖలో కాలుష్య నియంత్రణ చర్యలులి

విశాఖలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పోర్టు దగ్గర నుంచి మొదలుకుని అన్ని ప్రాంతాల్లోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు. మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ సీఎం సరదాగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 2.5 కోట్ల సీడ్ బాల్స్‌తో గ్రీనరీ పెంచేలా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. విశాఖలో సైక్లింగ్, వాకింగ్ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామన్నారు. సైక్లింగ్ ద్వారా రెండు విధాలుగా లాభం ఉందని... కాలుష్యం తగ్గడమే కాకుండా ఫిట్‌నెస్ పెంచుకోవచ్చని సీఎం అన్నారు.

సీఎం సైకిలింగ్..

ఏయూ గ్రౌండ్స్ లో నిర్వహించిన మీడియా సమావేశం అనంతరం... పర్యావరణ పరిరక్షణపై అందరిలో చైతన్యం తెచ్చేలా విశాఖలో సీఎం సైకిల్‌పై ప్రయాణించారు. ఎర్రటి ఎండ కాస్తున్నా.. సీఎం ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఏయూ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్ నుంచి 3 టౌన్ పీఎస్ జంక్షన్, పోలమాంబ గుడి, వుడా పార్క్, వైఎంసీఏ, బీచ్ రోడ్ మీదుగా నోవోటెల్‌కు సైకిల్‌పై వెళ్లారు. మొత్తం ఐదున్నర కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లోనే చేరుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు సైకిల్ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం

ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలసి స్వయంగా సీడ్ బాల్స్ తయారు చేశారు. అంకుడు, తెల్లపొణికి, వేప, కుంకుడు, రావి, మర్రి, వెదురు, ఉసిరి, చింత, మోదుగ తదితర స్వదేశీ జాతి విత్తనాలతో ఈ సీడ్ బాల్స్ తయారు చేశారు.

–రాష్ట్రవ్యాప్తంగా 300 ప్రాంతాల్లో సీడ్ బాల్స్ తయారీ

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రాంతాల్లో విస్తృతంగా సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూలపాడు బటర్ ఫ్లై పార్క్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు వీక్షించారు. సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న ప్రజలతో ముచ్చటించారు. ఏఏ విత్తనాలతో సీడ్ బాల్స్ తయారు చేస్తున్నారు? ఎంత మొత్తంలో రూపొందిస్తున్నారు? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వన సంరక్షణకు పని చేస్తున్న మహనీయుల స్ఫూర్తితో విత్తన బంతుల తయారీ ప్రక్రియను బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. సీడ్ బాల్స్ ఆవశ్యకతను వివరించిన చిన్నారులను అభినందించారు. జూన్ 15వ తేదీ నాటికి 2.5 కోట్ల సీడ్ బాల్స్ రూపొందించాలని అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. అనంతరం డ్రోన్ల సహాయంతో కొండ శిఖరాలపై విత్తన బంతులు జారవిడిచే ప్రక్రియను పరిశీలించారు.

ప్రతి ఎకో పార్కులో ఒక యోగా హాల్

అంతకు ముందు మూలపాడు బటర్ ఫ్లై పార్కులో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు సందర్శించారు. బటర్ ఫ్లై పార్కు నమూనా పరిశీలనలో అక్కడ యోగా హాల్ నిర్మాణం ఆయనను ఆకట్టుకుంది. ప్రతి ఎకో టూరిజం పార్కులో ఒక యోగా హాల్ నిర్మించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

కొయ్య బొమ్మలు, కళాకృతుల ప్రచారానికి హామీ

అనంతరం కొండపల్లి కొయ్య బొమ్మలు తయారీకి వినియోగించే తెల్ల పొణికి దుంగలను పరిశీలించారు. పక్కనే ఏర్పాటు చేసిన కొండపల్లి కొయ్య బొమ్మలు, ఉదయగిరి కళాకారులు నిర్ద, బిళ్ల నిర్ద, వేప కర్రతో తయారు చేసిన గ్లాసులు, గరిటలు వంటి వంట ఇంటి సామాగ్రిని ఆసక్తిగా తిలకించారు. కళాకారులు రూపొందించిన చెక్క వాచ్, ల్యాప్ టాప్ శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆకట్టుకున్నాయి. చిత్తూరు నుంచి వచ్చిన కళాకారులు బొమ్మల తయారీకి అవసరం అయిన చెక్క లభించడం లేదని తెలుపగా, వుడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల కళాకారుల చేత ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారి ప్రతిమను తయారు చేయించాలని కోరారు. అద్భుతమైన కళారూపాలకు మార్కెటింగ్ కల్పించేందుకు, ప్రచారం ద్వారా ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి రెండు నెలలకి ఓ ప్రాంతంలో చేతి వృత్తుల కళాకారులను కలిసే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మైలవరం శాసన సభ్యులు శ్రీ వసంత కృష్ణప్రసాద్ గారు, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే గారు, పీసీసీఎఫ్ శ్రీ పీవీ చలపతిరావు గారు, అటవీశాఖ సలహాదారుడు శ్రీ మల్లికార్జునరావు గారు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ గారు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను గారు, మైలవరం ఇంఛార్జ్ శ్రీ అక్కల రామ్మోహన రావు గారు తదితరులు పాల్గొన్నారు

# జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్ ఎంపిక

జనసేన పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపిన ఎన్డీయే పెద్దలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ అభ్యర్థిత్వంపై లింగమనేని రమేష్ స్పందిస్తూ, “పవన్ కల్యాణ్ గారు నాకు పదవి కాదు, బలమైన బాధ్యతను అప్పగించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాను“ అని హామీ ఇచ్చారు. రాజ్యసభలో సాధారణ పౌరుడి గొంతును వినిపించడమే తన లక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని లింగమనేని రమేష్ పేర్కొన్నారు. కూటమి తరపున తనను ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఏపీతో చర్చలు జరుగుతున్నాయి.. ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం: రేవంత్ రెడ్డి

తెలంగాణ

పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము ‘పంచాయతీ‘ కంటే ‘పరిష్కారానికే‘ ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు

# వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

మన్సూర్ ఆలీ ఖాన్: కేంద్ర మాజీ మంత్రి రెహ్మాన్ ఖాన్ కుమారుడు.

మల్లికార్జున్ ఖర్గే ఈరోజు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కీలక నేతలు హాజరుకానున్నారు. మరోవైపు, రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌లో అడుగుపెట్టాలనుకున్న షర్మిలకు ఈసారి టికెట్ దక్కకపోవడంతో ఆమె అనుచరులు, కాంగ్రెస్ అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

# ఎండను లెక్కచేయకుండా.. విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ

విశాఖ

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ సవారీ చేశారు. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ హోటల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో పూర్తి చేశారు.

ఈ సైకిల్ యాత్ర ఏయూ గ్రౌండ్స్‌లో ప్రారంభమై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్ హోటల్ వద్ద ముగిసింది. ర్యాలీ సమయంలో ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ, చంద్రబాబు ఏమాత్రం అలసట లేకుండా సైకిల్ తొక్కుతూ ముందుకు సాగారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ తొక్కారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు

# పీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు... రష్యా దిగ్గజం రోసాటమ్‌కు లోకేష్ ప్రతిపాదన

**రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు**

**అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు**

**అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం**

**ఆర్కిటిక్ సముద్ర మార్గం ద్వారా ఏపీకి వాణిజ్య అవకాశాలపై సదస్సులో ప్రసంగం**

**లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు**

రష్యా

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో కీలక అడుగులు వేస్తున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు, ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రపంచ ప్రఖ్యాత అణుశక్తి దిగ్గజం రోసాటమ్ (=శీయ్‌శీఎ), అల్యూమినియం తయారీ సంస్థ రుసాల్ (=ఖూాూా) ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఏపీలో భారీ పెట్టుబడులు పెట్టాలని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశ్రమలు స్థాపించాలని వారిని ఆహ్వానించారు. మరోవైపు, గ్లోబల్ లాజిస్టిక్స్ సదస్సులో పాల్గొని, ఆర్కిటిక్ నూతన జలమార్గం ద్వారా ఏపీకి కలగనున్న ప్రయోజనాలను ప్రపంచానికి వివరించారు.

రోసాటమ్‌తో భేటీ: ఏపీకి అణుశక్తి ఆధారిత పరిశ్రమలు

రష్యాకు చెందిన గ్లోబల్ న్యూక్లియర్ టెక్నాలజీ లీడర్ రోసాటమ్ డైరెక్టర్ (ఐటీ & డిజిటలైజేషన్) అబాకుమోవ్ ఎవ్ జెనీ, ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ క్యాట్కోవ్స్కి ఎగోర్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరిస్తూ పలు ప్రతిపాదనలు చేశారు. రాష్ట్రంలో ఉన్న సువిశాల తీరప్రాంతాన్ని ఉపయోగించుకొని, పారిశ్రామిక వాడలకు 24/7 నిరంతరాయంగా స్వచ్ఛమైన విద్యుత్‌ను అందించేందుకు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు (ావీ=) ఏర్పాటు చేయాలని లోకేష్ ఆహ్వానించారు.

ఫార్మా, వ్యవసాయ ఎగుమతులను ప్రోత్సహించేందుకు వీలుగా న్యూక్లియర్ మెడిసిన్, ఫుడ్ ఇర్రాడియేషన్ సెంటర్‌ను స్థాపించాలని కోరారు. పారిశ్రామిక పార్కులలో నీటి కొరతను అధిగమించేందుకు న్యూక్లియర్ డీశాలినేషన్ ప్లాంట్‌ను నిర్మించాలని, అలాగే ఏరోస్పేస్, రక్షణ రంగాలకు అవసరమైన న్యూక్లియర్–గ్రేడ్ మిశ్రమ లోహాలు, కార్బన్–ఫైబర్ కాంపోజిట్‌ల తయారీ యూనిట్‌ను

## సినిమా

# రామానాయుడు స్టూడియోలో నా ఫొటో ఉండాలనే కోరిక నెరవేరింది: ప్రియమణి




చాలా ఏళ్ల క్రితం రామానాయుడు స్టూడియోలో అందంగా అలంకరించిన హీరోయిన్ల ఫోటోలు చూశానన్న ప్రియమణి
వాళ్లంతా సురేష్ ప్రొడక్షన్స్ లో నటించిన హీరోయిన్లని తెలిసిందని వెల్లడి
తన ఫొటో కూడా ఆ గోడపై స్థానం సంపాదించుకోవాలని అనుకున్నానన్న ప్రియమణి
'నారప్ప'తో తన కల నెరవేరిందని వెల్లడి

నేషనల్ అవార్డ్ విన్నర్, సీనియర్ నటి ప్రియమణి టాలీవుడ్‌తో పాటు పలు భాషల్లో విభిన్నమైన పాత్రలు పోషిస్తూ దేశవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. కొంతకాలం క్రితం విక్టరీ వెంకటేష్ హీరోగా, శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన 'నారప్ప' చిత్రంలో ఆమె పోషించిన సుందరమ్మ పాత్రకు ప్రేక్షకులు, విమర్శకుల నుండి భారీ ప్రశంసలు దక్కాయి. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సురేష్ బాబు నిర్మించిన ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదలై పెద్ద సక్సెస్ సాధించింది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి మాట్లాడుతూ... ఈ సినిమాకు సంబంధించి, అలాగే తన కెరీర్‌కు సంబంధించిన ఒక కీలక విషయాన్ని పంచుకుంది.

"చాలా ఏళ్ల క్రితం నేను రామానాయుడు స్టూడియోలో షూటింగ్ చేస్తున్న సమయంలో, అక్కడ ఒక గోడపై ఎంతోమంది ప్రముఖ నటీమణుల ఫొటోలు అందంగా అలంకరించి ఉండటం చూశాను. అప్పట్లో వాటి ప్రాధాన్యత నాకు పూర్తిగా తెలియదు. కానీ ఆ తర్వాత తెలిసింది.. వారంతా ప్రతిష్ఠాత్మక 'సురేష్ ప్రొడక్షన్స్' బ్యానర్‌లో నటించిన లెజెండరీ హీరోయిన్లు అని. ఆ రోజే నా మనసులో ఒక బలమైన కోరిక కలిగింది.. ఎలాగైనా భవిష్యత్తులో ఆ గోడపై నా ఫొటో కూడా స్థానం సంపాదించుకోవాలని అనుకున్నాను" అని చెప్పుకొచ్చింది.

ఆమె అనుకున్నట్లుగానే కొన్ని సంవత్సరాల తర్వాత సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ నుండి 'నారప్ప' రూపంలో ఆమెకు అద్భుతమైన అవకాశం వచ్చింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన నటించడమే కాకుండా, సురేష్ ప్రొడక్షన్స్ లాంటి పెద్ద బ్యానర్‌లో పనిచేయాలనే దశాబ్దాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేసింది.

డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల ఒక గొప్ప విజన్ ఉన్న దర్శకుడని, నారప్ప చిత్రాన్ని ఎంతో అద్భుతంగా, భావోద్వేగభరితంగా తెరకెక్కించారని కొనియాడింది. 'నారప్ప' సినిమాలో నటించడం వల్లే ఈ రోజు రామానాయుడు స్టూడియోలో ఆ హీరోయిన్ల ఫొటోల పక్కన తన ఫొటో కూడా చేరిందని, ఆ కోరిక నెరవేరడం తనకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని ప్రియమణి భావోద్వేగానికి లోనైంది.

## గుండుగోలనుకుంటలో ఘనంగా

# 'గ్రామదర్శిని 2.0' కార్యక్రమం



ద్వారకాతిరుమల (గుండుగోలను కుంట),
ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం, ద్వారకాతిరుమల మండలం గుండుగోలనుకుంట గ్రామపంచాయతీలో శుక్రవారం 'గ్రామదర్శిని 2.0' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ుస్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, సుపరిపాలనే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ుఅభివృద్ధి పనులపై చర్చ
ుకూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు ుగ్రామ స్వరాజ్యం - గ్రామ దర్శిని: రూ. 194 కోట్లతో 248 కి.మీ రోడ్లు, 28 కి.మీ సీసీ డ్రైన్ల నిర్మాణం.
ుమన సియం - మనకు అండగా: సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు నిధుల విడుదల.
ుఅన్నదాత సుఖీభవ - రైతు రాజు: నియోజకవర్గంలోని రైతులకు పెట్టుబడి సాయం, ఉచిత విద్యుత్ వంటి ప్రయోజనాలు.
ుతల్లికి వందనం - స్త్రీ శక్తి: మహిళల సాధికారత, విద్యార్థుల చదువుల కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు.
ుప్రజా సమస్యల గుర్తింపు
ుఈ గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా నాయకులు వీధివీధినా పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీరు మరియు రోడ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దృష్టికి తీసుకెళ్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు.
ుఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెలుగు సంస్థలో ఘనంగా మార్పూరి కౌసల్య పుట్టినరోజు వేడుకలు.

## దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ..










మదనపల్లి ,(కింగ్ )
మదనపల్లి పట్టణ శివారులోని అమ్మచెరువుమిట్టలో వున్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో శుక్రవారం శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు మాతృమూర్తి కౌసల్య జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు తమ తల్లి కౌసల్య పేరు మీద ఎన్నో సంవత్సరాలుగా అనేక సేవ కార్యక్రమాలు జరిపిస్తున్నారన్నారు.ప్రతి సంవత్సరంలాగానే ఈ ఏడాది సంస్థలోని దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటారన్నారు.వెలుగు సంస్థకు ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఈ ప్రేమ విందులో వెలుగు ప్రత్యేక పాఠశాలలోని చిన్నారులు,వృద్ధాశ్రమంలోని వృద్ధులు పాల్గొని కౌసల్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు కోడలు హిమజ,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఎక్కిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి..

## పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా మంత్రి పిలుపు.





రాయచోటి ,(కింగ్ )
ఫ్రైడే నో వెహికల్ డే సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటిలో సైకిల్ నడుపుతూ పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా నిలిచారు.వాహనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు సైతం వీలైనంత వరకు సైకిళ్లు, ప్రజా రవాణా సేవలను వినియోగించి పచ్చదన పరిరక్షణకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలను ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి కోరారు.

# రాయచోటి నూతన బస్ స్టేషన్ డీపీఆర్ పరిశీలించిన మంత్రి మండిపల్లి..

**రాయచోటికి ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణ ప్రక్రియ..**

**వేగవంతం చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశం.**







రాయచోటి ,(కింగ్ )
రాయచోటిలో ప్రతిపాదిత నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి డీపీఆర్ వివరాలను అందజేశారు. బస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, సౌకర్యాలు మరియు కార్యాచరణపై మంత్రికి వివరించారు.డీపీఆర్‌ను పరిశీలించిన మంత్రి, బస్ స్టేషన్ నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాయచోటి ప్రజలకు ఆధునిక రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ: గంటా





విశాఖపట్నం,(కింగ్ )
పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే భూమిపై మానవ మనుగడను రక్షించుకోగలుగుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సందర్భంగా శుక్రవారం మిథిలాపురి లే అవుట్ గాంధీ విగ్రహం నుంచి మొగదారమ్మ పార్కు వరకూ ఆయన సైకిల్ నడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలి, నీరు వంటి సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. "పర్యావరణ పరిరక్షణకు నేను సైతం" అన్న సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రజలందరూ ఇంధన పొదుపు సంకల్పాన్ని తీసుకోవాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి ఉష్ణోగ్రతలు పెరగకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. అనంతరం పార్కు కమిటీ సభ్యులతో కలసి గంటా మొక్కలు నాటారు. జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఏఎంహెచ్ఓ రవి కుమార్, డీఈ మణికుమార్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్, గాడు చిన్ని కుమారి లక్ష్మి, చెట్టుపల్లి సన్యాసిరావు, నమ్మి రమణ, చెట్టుపల్లి గోపీ, పిల్లా మోహన్ కృష్ణ, నాగోతి శివాజీ, నాగోతి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఎయిర్పోర్టును కొనసాగించండి!
# మహానగరాన్ని ఓల్డ్ సిటీగా చేసే హక్కు మీకు లేదు

**56 కిలోమీటర్ల దూరం.. ప్రపంచంలో ఎక్కడా లేదు- అడ్డుకోవాల్సిన బాధ్యత స్థానిక కూటమి నేతలపై ఉంది**

**ఎంపీ భరత్, విమానయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పై వాసుపల్లి ఫైర్**

విశాఖపట్నం,(కింగ్ )
మహా నగరానికి ఆయువుపట్టుగా ఉన్న విశాఖ నడిబొడ్డున ఉన్న ఎయిర్పోర్టును ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇక్కడి స్థానిక నాయకుడిగా విశాఖ వాసిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలస నాయకుల స్వార్థ రాజకీయాలకు
రిచ్ సిటీగా ఉన్న విశాఖపట్నం ఓల్డ్ సిటీగా మారిపోతుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక నేతలు, ప్రజా సంఘాలు, ప్రజలు అభిప్రాయం మేరకు విశాఖ ఎయిర్పోర్టను ఈ ప్రాంతంలోనే కొనసాగించాలన్నారు. ఎంతోమంది పర్యాటకులు విమానాశ్రయం ద్వారా విశాఖకు చేరుకుంటున్నారన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్టు వదిలి డిఫెన్స్ శాఖ ఏమైనా పొమ్మన్నారా? అంటూ ధ్వజమెత్తారు. దేశంలో అనేక రాష్ట్రాల జమ్మూ, కాశ్మీర్, గోవా, శ్రీనగర్, చండీగర్, పఠాన్, ఆగ్రా ఇలా అనేక ప్రాంతాలలో డిఫెన్స్ శాఖ ఎయిర్పోర్ట్ అనుసంధానంతో ఉన్నాయన్నారు. కావాలనే విశాఖ నుండి ఎయిర్పోర్టను దూరం చేస్తున్నారని వాసుపల్లి ఆరోపించారు. ఎంపీ భరత్ కు, విమానయ శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యలు సరికాదన్నారు. వీరికి విశాఖ తో ఎటువంటి సంబంధం లేదని, ఈ ప్రాంతం అభివృద్ధి పట్టనీ వలసనేతలను తరిమికొట్టాలన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ వలన విజయనగరం అభివృద్ధి జరగడం స్వాగతిస్తున్నామని, కానీ ఈ ప్రాంతం గొంతు కోయడం సమంజసం కాదన్నారు. 500 కోట్లు బ్యాంకు రుణాలతో జీఎంఆర్ సంస్థ భోగాపురం ఎయిర్ పోర్టును అభివృద్ధి చేశారన్నారు. 56 కిలోమీటర్ల దూరంలో ఉంటే ఇక్కడ విశాఖ ఎయిర్పోర్టులో పనిచేసే ఉద్యోగులకు అదే జీతంతో అంత దూరం ఎలా ప్రయాణం చేయగలరన్నారు. వారికి ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ కానీ, క్వార్టర్ సదుపాయాలు కానీ ఇవ్వకుండా ఉంటే ఉండండి లేకపోతే ఉద్యోగాలు వదిలి వెళ్లిపోమనడం సరికాదన్నారు. పోనీ స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తారా అంటే అది కూడా లేదు. సమయం చాలా విలువైనదని, విశాఖ హెల్త్ సిటీగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఆర్గాన్ ట్రాన్స్ప్లాంటేషన్లో జోరుగా



జరుగుతున్నాయన్నారు. 56 కిలోమీటర్ల దూరంలో ఎయిర్పోర్టును దూరం చేస్తే, ఒక గుండె కానీ, లివర్ కానీ, మరి ఏదైనా శరీరంలో ఒక ఆర్గాన్ని నిర్దిష్టమైన సమయంలో ఎలా తీసుకు వస్తారని ప్రశ్నించారు. 60 శాతం విజయవాడ, తిరుపతి ఎయిర్లైన్స్ లో విశాఖ నుండి వెళ్లేవారు పర్యాటకులు ఉన్నారని, ఇప్పుడు సెక్యూరిటీ టెక్నికల్ ఇష్యులతో ఎయిర్పోర్టుకు రెండు గంటల ముందు వెళ్లడం, విశాఖ నుండి 56 కిలోమీటర్లు మరో రెండు గంటలు సమయం పడితే మొత్తం నాలుగు గంటల పైగానే విమానం ఎక్కడానికి అవుతుందన్నారు. దేశంలో ప్రధాన నగరాలు విదేశాలకు సర్వీసులు అందిస్తున్న విశాఖ విమానాశ్రయం 13వ స్థానంలో ఉందని ఏర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తన నివేదికలో పేర్కొందన్నారు. ప్రతినెల 2.5 లక్షలు మందికి పైగా ఏడాదికి దాదాపు 30 లక్షల మంది ప్రయాణికులు విశాఖ విమానాశ్రయం ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న స్థానిక నేతలు విశాఖను ఎయిర్పోర్టును కొనసాగించే విధంగా కృషి చేయాలన్నారు. విశాఖ విమానాశ్రయ మూసివేతను అడ్డుకోవాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని స్పష్టం చేశారు. బీచ్ లో మద్యం దుకాణాల? సిగ్గుండాలి! ప్రశాంతమైన విశాఖ బీచ్ ను బార్ ప్రాంతంగా మారుస్తారా? అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. గతంలో ఇదే విశాఖ బీచ్ ను గోవాగా మార్చి రెడ్ లైట్ ఏరియా గా చేసే ప్రయత్నం చేస్తే చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పి అడ్డుకున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ అధికార మదంతో యువకులను మద్యానికి బానిసలుగా మారుస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏరులై పారించేలా రాత్రి పగలు అమ్మకాలు చేస్తున్నారన్నారు. అది చాలక ఇప్పుడు ప్రశాంతమైన విశాఖ నగర బీచ్ రోడ్లో బార్లకు లైసెన్సులు ఇచ్చే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల ఆరోగ్యం మహిళల భద్రత యువత భవిష్యత్తు కుటుంబాల సంక్షేమం కంటే చంద్రబాబుకు తన సొంత ఖజానా నింపుకోవడమే ముఖ్యమన్నారు. విశాఖ బీచ్ లో బారు సంస్కృతికి స్వస్తి చెప్పకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వాసుపల్లి హెచ్చరించారు ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, జిల్లా సెక్రటరీ అబ్బిరెడ్డి ఆదివిష్ణు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,స్టేట్ =× సెక్రటరీ దస్మంతుల చిన్ని, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు

# ఆలమూరు తాసిల్దార్ గా కందుల కుశరాజు బాధ్యతలు

**ఘన స్వాగతం పలికి అభినందించిన అధికారులు**

## బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రముఖ దేవాలయాల్లో పూజలు

**ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ని**

**చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న తాసిల్దార్**

ఆలమూరు ,(కింగ్ )









ఆలమూరు మండల నూతన తాసిల్దార్ గా కందుల కుశరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకినాడ జిల్లా నుండి పదోన్నతి పై ఆలమూరు మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు మండల అధికారులు ఆయన ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.
బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రముఖ దేవాలయాలు దర్శించుకున్నారు. ఆలమూరు శ్రీదేవి సమేత జనార్ధన స్వామి వారి నీ దర్శించుకున్నారు . తర్వాత చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతలూరు వీఆర్వో రాజశేఖర్ ,మరియు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు

# రాయితీ తో కూడిన వరి విత్తనాలు. రైతు సేవ కేంద్రలలో సిద్ధం. ఏవో.



సాలూరు,(కింగ్ )
పాచిపెంట మండలంలో ఖరీఫ్ 2026 సీజన్ కి సంబంధించి ప్రభుత్వ రాయితతీతో కూడిన విత్తనాలు మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. అని ఏవో అనురాధ పండా.పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. మండలంలో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలైన జీలుగా జనరల్ రాయితీలో 16 క్వింటాలు మరియు 90% రాయితీతో 24 క్వింటాలు మొత్తం 40 క్వింటాలు మరియు కట్టిజనుము జనరల్ రాయితీలో 15 క్వింటాలు 90% రాయితీలో 20 క్వింటాలు మొత్తం 35 క్వింటాలు మరియు పిల్లి పెసర జనరల్ రాయితీలో రెండు క్వింటాలు 90% రాయితీలో రెండు క్వింటాలు మొత్తం 4 క్వింటాలు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు వరి విత్తనాలు ఎం టి యు-1064-81 క్వింటాలు, ఆర్ జి ఎల్ 2537- 252.50 క్వింటాలు, బిపిటి- 5204-45 క్వింటాలు, బిపిటి- 3291-46.4 క్వింటాలు, ఎమ్ టి యు -1224 -7.1 క్వింటాలు ,ఎమ్ టి యు- 1318 -5.6 క్వింటాలు ,యం టి యు -11 21 128 క్వింటాలు మరొక వారం రోజుల్లో అన్ని రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంటాయి. వరి విత్తనాల ధరలు. బిపిటి 3291-జనరల్ 960. 90 శాతం 126రూ. ఎంటియు1121-జనరల్ 960.90.శాతం126రూ. ఎంటియు-1224 జనరల్. 880.90%105.రూ.ఎంటియు1318 జనరల్ 990 90% రాయితీ 129 రూ.బిపిటి- 5204 జనరల్ 825. 90 శాతం 107 రూపాయలు.వరి విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ శాఖలను సంప్రదించి ఆన్లైన్ చేసి డబ్బులు చెల్లించి వరి విత్తనాలను.పొందవలసిందిగా మండల రైతులను ఏవో కోరడమైనది.

# కొండేవరంలో ఉపాధి కూలీ పాలికి అప్పారావు మృతి

**ఎక్స్ గ్రేషియా రూ. 2.00 లక్షలు**

**క్లెయిమ్ పొందుటకు ప్రతి పాదనలు**

యు కొత్తపల్లి ,(కింగ్ )



కొండెవరం గ్రామపంచాయతీ సొంటి వారి పాకలు గ్రామం కు చెందిన పాలిక అప్పారావు/తండ్రి సత్యం,జాబ్ కార్డ్ నెంబర్ ▪ 20063, ఉపాధి హామీ పని లో పనిచేస్తూ హొఅకస్మాత్తుగా కుప్పకూలి పడిపోయారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.సదరు పని ప్రదేశం :హొ పెంకె అప్పారావు పొలం నుండి కందా చక్రయ్య పొలం వరకు కాలువ పూడిక తీయుటకు సంబంధించిన ఉపాధి హామీ పని.
హొపాలిక హొఅప్పారావు ఉపాది పనిలో మరణించిన కారణంగా హొఎక్స్ గ్రేషియాహొ రూ. 2.00 లక్షలు క్లెయిమ్ పొందుటకు హొప్రతి పాదనలుహొ తయారు చేసి పథక సంచాలకులు వారికి పంపించడం జరుగును.

# పర్యావరణ బాధ్యత మనందరిదీ
# శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ



కైకలూరు ,(కింగ్ )
ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో మొక్కలు నాటారు మొక్కలు ప్రపంచ పర్యావరణం లో ఎంతో ప్రధాన పాత్ర వహిస్తాయని ప్రతి ఒక్కరు బాధ్యతగా ఇంటింటికి ఒక మొక్క నాటాలని మన పర్యావరణ రక్షించే బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు

# 44వ వార్డులో బూత్ స్థాయి కార్యకలాపాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం సమావేశం విజయవంతం



విశాఖపట్నం,(కింగ్ )



తెలుగుదేశం పార్టీ 44వ వార్డు ఆధ్వర్యంలో రామచంద్రనగర్ ప్రాంతంలో నిర్వహించిన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం 44వ వార్డు అధ్యక్షులు మరియు ఇన్‌చార్జ్ గారపాటి సత్యనారాయణ (సతీష్) ఆదేశాల మేరకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీమతి మల్ల లక్ష్మి , కో–క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీమతి మల్ల నిర్మల, ఐటీడీపీ 44వ వార్డు అధ్యక్షులు పొలమరశెట్టి చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ , విశాఖ పార్లమెంటరీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డా. కె.వి. రామ్ కుమార్ హాజరై పార్టీ బలోపేతం, ఈ కార్యక్రమం ప్రాధాన్యత, బూత్ స్థాయి కార్యకలాపాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో వార్డు కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ 44వ వార్డు అధ్యక్షులు గారపాటి సత్యనారాయణ (సతీష్) కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కొయ్యూరు ,(కింగ్ )



పర్యావరణ దినోత్సవము సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీలి పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ సూచనలతో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం

ఈరోజు ఉదయం 10గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామ పంచాయతీ బూత్ 105 లో నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అరిమెల రాజు బీజేపీ గిరిజన మోర్చా నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బూత్ కార్యదర్శి దూరి శివ, మాజీ సర్పంచ్ పాటి గంగరాజు, దూరి చిన నాగరాజు, జయమ్మ, భవాని మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన, పర్యావరణ దినోత్సవం మరియు యోగా దినోత్సవంలి తదితరులు పాల్గొన్నారు

# గొలుగొండ తాసిల్దార్ గా .వి. శ్రీనివాసరావు బాధ్యతలు సేకరణ



గొలుగొండ ,(కింగ్ )

గొలుగొండ నూతన తాసిల్దార్ గా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈయన అల్లూరి జిల్లా హుకుంపేట మండలం నుంచి బదిలీపై గొలుగొండ వచ్చారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు

# కొన్ని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మాంపా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్

కొయ్యూరు ,(కింగ్ )




కునుకురు, వంతమర్రి గ్రామాల్లో మా పర్యటన – అవగాహన సదస్సు నిర్వహణ. అల్లూరి సీతారామరాజు జిల్లా, మాంపా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌నైన నేను, నా సిబ్బందితో కలిసి బుధరాల పంచాయతీ పరిధిలోని కునుకురు మరియు వంతమర్రి గ్రామాల్లో పర్యటించాము.

పరిశీలన: గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాము. గ్రామాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వాలని కోరాము. అవగాహన: అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత (హెల్మెట్ ధరించడం), మహిళల రక్షణ, మరియు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కల్పించాము.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలంతా మాకు సహకరించాలని కోరుతున్నాము.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

# గొలుగొండ ఎస్సై రామారావు

గొలుగొండ అనకాపల్లి జిల్లా,(కింగ్ )



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొలుగొండ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారంమొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై పి. రామారావు పోలీస్ సిబ్బంది పాల్గొని పలు రకాలు మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యత అని. తెలిపారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని. అందించడానికి మొక్కల పెంపకం అత్యంత అవసరం అని పేర్కొన్నారు ప్రతి ఈ వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రకృతి సంపదను కాపాడుకోవడమని. తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని. సంకల్పం వ్యక్తం చేశారు. అదేవిధంగా గొలుగొండ . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల. పాఠశాలలో పర్యావరణ దినోత్సవ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు ఏపీవో సూర్య మణి. అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి నవచేతన కార్యక్రమం

గొలుగొండ /అనకాపల్లి జిల్లా




ప్రతి చిన్నారికి జీవితంలో ఉత్తమ ఆరంభాన్ని అందించాలని లక్ష్యంతో నవ చేతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గొలుగొండ ఐసిడిఎస్. సిడిపిఓ శ్రీ గౌరీ తెలిపారు. గొలుగొండ కేజీ బీవీలో శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా సిడిపిఓ శ్రీ గౌరీ మాట్లాడుతూ. గర్భధారణ నుంచి రెండేళ్ల వయసు వరకు తొలి 1000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు వీ దశలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి. చెందుతుందని. మూడు సంవత్సరాల. వయసులోపు మెదడు 80 శాతం ఆరు సంవత్సరాల వయసులోపు 90 శాతం పూర్తవుతుందని వివరించారు పిల్లల భవిష్యత్తు విద్య ఆరోగ్యం వ్యక్తిత్వ వికాశాలు ప్రారంభ దశలో అందే పోషకాహారం ఆరోగ్య సంరక్షణ భద్రత ప్రేమా భిమానాలు. అభ్యాసన, అవకాశాలు, కీలకమని చెప్పారు. అభివృద్ధిలో అలస్యాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నవచేతన పేరుతో మొబైల్ ఆధారిత అభివృద్ధి స్కానింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 0 నుంచి 6 సంవత్సరాలు పిల్లలలో స్థూల సూక్ష్మ చలన నైపుణ్యాలు భాషాభివృద్ధి జ్ఞాన వికాసం సామాజిక భావోద్యోగ. అభివృద్ధి వంటి అంశాలను అంగనవాడి కార్యకర్తలు నవచేతన ద్వారా పరిశీలించగలరని. వివరించారు ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి సూపర్వైజర్లు పీవీ రాఘవ. ఏ విజయలక్ష్మి. పి.సత్యవతి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

# బిజెపి కార్యకర్తలు మొక్కలు న్హాటే కార్యక్రమం



చింతూరు ,(కింగ్ )

చింతూరు గ్రామం పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటడం జరిగింది ఈరోజ అనగా జూన్ 5 శుక్రవారం ప్రపంచ దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు – భారతీయ జనతా పార్టీ చింతూరు బిజెపి మండల అధ్యక్షులు శ్రీ. బట్ట లక్ష్మయ్య రాజు ఆధ్వర్యంలో పోలవరం జిల్లా చింతూరు మండలంలో ని చింతూరు మెయిన్ సెంటర్లో బిజెపి కార్యకర్తలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీ. బట్ట లక్ష్మయ్య రాజు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచాన్ని వీడిస్తున్న ప్రధాన సమస్య పర్యావరణ కాలుష్యం మరియు గ్లోబర్ వార్నింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే దేశంలో ప్రతి ఒక్కరు తమ తల్లిపై ఉన్న ప్రేమ, గౌరవాన్ని చేసుకుంటూ మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ కు కట్టుబడి నాటి మొక్కలు పూర్తి ఎదిగే వరకు వాటికి రక్షణ కల్పించినందుకు చెట్లు చుట్టూ ట్రీ గార్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి ప్రధాన కార్యదర్శి కొమ్ముజు ఈశ్వర రావు కోశాల సత్తిబాబు నామాల శ్రీనివాసరావు కొప్పు సామి షణ్ముఖం శేఖర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చని భూమి కోసం పదిలమైన అడుగులు..

- ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.. వాటిని సంరక్షించాలి
- పర్యావరణం కోసం మనం వేసే బాట భావితరాలకు భరోసా
- కలెక్టరేట్‌లో మొక్కలు నాటిని కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా ,(కింగ్ )



పచ్చని భూమికోసం, భావితరాల భద్రత కోసం ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెట్లు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సవాళ్లను అధిగమించాలంటే చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయని, భూగర్భ జలాల పరిరక్షణకు, జీవ వైవిధ్య సంరక్షణకు దోహదపడతాయని తెలిపారు. నేడు మనం నాటే ప్రతి మొక్క భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భూమిని అందించే పెట్టుబడిగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# ఈతతో పర్యావరణ సందేశం..

## - కృష్ణమ్మ ఒడిలో కలెక్టర్ లక్ష్మీశ వినూత్న చైతన్య కార్యక్రమం

- జల వనరులు.. పర్యావరణ సమతుల్యతకు మూలాధారాలని వ్యాఖ్య

ఎన్‌టీఆర్ జిల్లా, ,(కింగ్ )



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం కృష్ణా నదిలో ఈ ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు ఈదుతూ పర్యావరణ పరిరక్షణ, జల వనరుల సంరక్షణపై వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడలోని దుర్గా ఘాట్ వద్ద నుంచి కలెక్టర్ నదిని ఈ ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు ఈదుతూ పర్యావరణ పరిరక్షణలో జల వనరుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. అవతలి ఒడ్డున ప్రాంతంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీవ మాట్లాడుతూ నదులు కేవలం నీటి వనరులు మాత్రమే కాకుండా జీవ వైవిధ్యానికి, వ్యవసాయానికి, తాగునీటి అవసరాలకు, పర్యావరణ సమతుల్యతకు మూలాధారాలని పేర్కొన్నారు. నదులు స్వచ్ఛంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం, ప్రకృతి ఆరోగ్యం సురక్షితంగా ఉంటాయని అన్నారు. ఈత అనేది ఆరోగ్యాన్ని పెంపొందించే ఉత్తమ వ్యాయామమని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున ఈత ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రకృతితో మమేకమవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్యం, నిర్లక్ష్య వైఖరి కారణంగా అనేక జల వనరులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్.. ప్రతి పౌరుడు నదులు, చెరువులు, కాలువలను పరిశుభ్రంగా ఉంచేందుకు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. చెట్లు నాటడం, నీటిని పొదుపుగా వినియోగించడం, జల వనరులను సంరక్షించడం, పర్యావరణ హిత జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా భావితరాలకు మెరుగైన నివాసయోగ్యమైన భూమిని అందించగలమని పేర్కొన్నారు. నది ఆరోగ్యంగా ఉంటేనే ప్రకృతి ఆరోగ్యంగా ఉంటుంది... ప్రకృతి ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లింగిపిల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గోపాళం సాంబశివరావు, కోశాధికారి కొల్లిపర వెంకట రామయ్య , జాయింట్ సెక్రటరీ అమ్మిరెడ్డి రామిరెడ్డి, సభ్యులు గుండు జనార్ధన రావు, ఉమామహేశ్వర రెడ్డి, కె.సాంబయ్య, దాసరి యుగంధర్, తరుణ్ కాకాని (అమరావతి బోటింగ్ క్లబ్) తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజి గ్యాస్ నిల్వల నిర్వహణలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదు

## జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ్ భాస్కర్

ఆత్రేయపురం ,(కింగ్ )





ఎల్పిజి గ్యాస్ నిల్వల నిర్వహణలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ్ భాస్కర్ డీలర్లను ఆదేశిం చారు శుక్రవారం స్థానిక శ్రీ ఆంజనేయ భారత్ పెట్రోలి యం ఎల్పిజి గ్యాస్ పం పిణీ లిమి టెడ్ ఏజెన్సీని వద్దివర్రు లోని హిందుస్థాన్ పవర్ ప్లన్ పెట్రోల్ బంక్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏజెన్సీకి సంబం ధించిన గ్యాస్ సిలిండర్లు, రెగ్యులేటర్ల నిల్వలు మరియు వాటి రికార్డులను ఆయన నిశితంగా పరిశీ లించారు.ఎఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ, గ్యాస్, ఆయిల్ విని యోగదారుల భద్రతకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు.గ్యాస్ పెట్రోల్ వినియోగదారులు నిత్య జీవితంలో తీసుకోవా ల్సిన పలు రకాల జాగ్రత్తల పై ఏజెన్సీల తరపున విస్తృ తంగా అవగాహన పెం పొందిం చాలన్నారు ఎడెలివరీ బాయ్స్ ద్వారా వినియోగదారుల ఇళ్లలో గ్యాస్ లీకేజీలు లేకుండా రెగ్యులేటర్లు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అనే అంశాలపై క్రమబద్ధమైన తనిఖీలు చేపట్టా లన్నారునాణ్యతా ప్రమా ణాలు పాటిస్తూ వినియోగదారులకు పంపిణీ చేసే రెగ్యులేటర్లు, గ్యాస్ పైపు లు ఐఎస్ఐ ముద్ర కలిగి, ప్రమాణాలకు అనుగు ణం గా ఉండేలా చూడాలన్నా రు.ఎపారదర్శకతతో గ్యాస్ నిల్వలు మరియు ధరల వివరాలను వినియోగదా రులకు తెలిసేలా నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నా రు గ్యాస్ వాడకంలో నిర్ల క్ష్యం వహిస్తే ప్రమాదా లు జరిగే అవకాశం ఉన్నం దున, వినియోగదారులకు సురక్షితమైన పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లదేనని పెట్రోల్ బంకులలో చట్టప్రకారం కల్పించాల్సిన కనీస వస తులను కల్పించాలని అడపా ఉదయ భాస్కర్ హెచ్చరిం చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్యాస్ ఏజె న్సీలో నిల్వల తనిఖీ ఆన్లై న్ బుకింగ్ పెండింగ్ సిలిండ ర్ల పంపిణీ మరియు విని యోగదారుల భద్రతపై డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు ఎముఖ్యంగా, వినియోగదా రులు చేసుకున్న ఆన్లైన్ బుకింగ్స్, వాటికి సంబం ధించిన పెండింగ్ సిలిండర్ల పంపిణీ వివరాలపై ఆయన ప్రత్యే కంగా ఆరా తీశా రు.బుక్ చేసిన ఎంత సమయం లోపు సిలిండ ర్లను సరఫరా చేస్తున్నారనే అంశాన్ని రికార్డుల ద్వారా తనిఖీ చేశారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న వినియోగదారులకు ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం పెండింగ్ ఆస్కారం లేకుండా నిర్దేశిత గడువు లోపు సిలిండర్లను పంపిణీ చేయా లన్నారు.ఎఅవగాహన సదస్సు గ్యాస్ వినియోగదారులు నిత్య జీవితంలో తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలపై ఏజెన్సీల తర పున విస్తృతంగా అవగాహన పెంపొందించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉప తాహా సిల్దార్లు తదితరులు పాల్గొ న్నారు

# 40 ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

రూ.50 లక్షల వ్యయంతో వేసిన తారు రోడ్డు,సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి

గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.

ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.

శాస్కి నిధులతో 12 రహదారులకు టెండర్లు...- ఆరు నెలలో పూర్తి అయ్యేలా కృషి..

త్వరలోనే అర్హులైన నూతన నివాస గృహాలు,పెన్షన్ లు మంజూరు..- సచివాలయంలో నమోదు చేసుకోవాలని మంత్రి సూచన.- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న..- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి..

దుద్యాల గ్రామ టీడీపీ నాయకులు,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు..

రాయచోటి ,(కింగ్ )



40 సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిష్కారం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన తమ సమస్యను పరిష్కారం చేసినందుకు మంత్రికి ఆ గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దుద్యాల గ్రామంలో ఏపీ రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం పర్యటించారు.





మంత్రికి దుద్యాల నాయకులు దేవపట్ల సింగల్ విండో అధ్యక్షులు కోటిరెడ్డి,మండల క్లస్టర్ ఇంచార్జి గంగిరెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి సర్ రెడ్డి రాజారెడ్డి ఇతర ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇటీవలే రూ.50 లక్షలతో పెద్ద కోడివాండ్ల పల్లి కు వేసిన సీసీ రోడ్డు,తారు రోడ్డు ను టిడిపి నేతలతో కలిసి మంత్రి మండిపల్లి ప్రారంభించారు.దుద్యాల గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి నేతలు ప్రజలు తీసుకువచ్చారు.ఈ మూడేళ్లలో ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని భరోసా నిచ్చారు మంత్రి మండిపల్లి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ తండ్రితో పాటు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఈ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉన్నప్పటికీ పెద్ద కోడివాండ్లపల్లి రోడ్డు సౌకర్యాన్ని కల్పించలేక పోయారన్నారు.ఎన్నికల సమయంలో నేను హామీ ఇచ్చాను...ఈ రోజు హామీ నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు.వేసవి దృష్ట్యా ఏ పల్లెలో కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ప్రతి గ్రామంలో కూడా సీసీ,త్రాగు,డ్రైనేజీ,ఇతర సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు.త్వరలోనే అర్హులైన వారికి నూతన నివాస గృహాలతో పాటు పెన్షన్ లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత త్రాగు నీటితో పాటు సాగు నీటిని అందించడమే లాక్ష్యంగా పెట్టుకున్నాం..పనుల కూడా చేపట్టినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు,ఏపీ రాష్ట్ర బిసి,పాల ఎకిరి చైర్మన్ నాగేశ్వర నాయుడు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి,సంబేపల్లి మండల సింగల్ విండో అధ్యక్షులు వంగిమళ్ల శివప్రసాద్ రెడ్డి ,ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ మాజీ సర్పంచ్ లు శశిధర్ రెడ్డి,ఎద్దుల చిన్నప్ప, కో కన్వీనర్ హరి ప్రసాద్ యాదవ్,కిరణ్ రెడ్డి,వేణుగోపాల్ నాయుడు,ప్రతాప్ రెడ్డి,నురేకరాల రంగా రెడ్డి తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,అభిమానులు పాల్గొన్నారు...

# “ఉచిత నైపుణ్య శిక్షణ - ఉపాధికి బంగారు బాట”.

## ఉచిత నైపుణ్య శిక్షణలతో యువతకు ఉపాధి అవకాశాలు

### PMKVY 4.0 కింద తూర్పు గోదావరి జిల్లాలో దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




రాజమహేంద్రవరం, ,(కింగ్ )

తూర్పు గోదావరి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై 4.0) కింద వివిధ నియోజకవర్గాలలో ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో నియోజక వర్గ నైపుణ్య శిక్షణ కార్యక్రమం బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ

ప్రభుత్వం యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ఉపాధి కల్పనకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన యువత పెద్ద సంఖ్యలో నమోదు చేసుకుని ఈ కార్యక్రమాల్లో పాల్గొని తమ కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లాలోని వివిధ శిక్షణా కేంద్రాలలో క్రింది కోర్సులు అందుబాటులో ఉన్నాయని వి డి జీ మురళి పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సమీప శిక్షణా కేంద్రాన్ని సంప్రదించి లేదా గూగుల్ ఫారమ్ ద్వారా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సూచించారు.

రాజానగరం నియోజకవర్గం
స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రాజానగరం
కోర్సు: ఇంట్రడక్షన్ తో టాలీ ఆపరేషన్ & జి ఎస్ టి కాల్సిక్యులేషన్స్
సంప్రదించవలసిన నంబర్: 9063648365

రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం
ఎన్టీఆర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, ధవళేశ్వరం డ (మహిళా ప్రాంగణం)
కోర్సులు: బ్యూటీ థెరపిస్ట్ , హ్యాండ్ ఎంబ్రాయిడర్ , సేవింగ్ మెషిన్ ఆపరేటర్
సంప్రదించవలసిన నంబర్: 9493443022

ప్రభుత్వ ఐటీఐ, బొమ్మూరు
కోర్సు: ఆఫీస్ అసిస్టెంట్
సంప్రదించవలసిన నంబర్: 8328507473

అనపర్తి నియోజకవర్గం
APSWRS జూనియర్ కళాశాల (బాలుర), లక్ష్మీనరసాపురం
కోర్సు: ఆఫీస్ అసిస్టెంట్
సంప్రదించవలసిన నంబర్: 9550882754

గోపాలపురం నియోజకవర్గం
స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, గోపాలపురం
కోర్సు: ఆఫీస్ అసిస్టెంట్
సంప్రదించవలసిన నంబర్: 8499943366

నిడదవోలు నియోజకవర్గం
ఎస్‌వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిడదవోలు
కోర్సు: ఆఫీస్ అసిస్టెంట్
సంప్రదించవలసిన నంబర్: 9676052454

కొవ్వూరు నియోజకవర్గం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొవ్వూరు
కోర్సు: ఆఫీస్ అసిస్టెంట్
సంప్రదించవలసిన నంబర్: 7306232373

ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీ వనిధర్ రామన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

వి.డి.జి. మురళి, సిపివో ఎల్. అప్పల కొండ, ఇండస్ట్రీస్ ప్రమోటర్ ప్రకాష్ రావు, డి ఆర్ డి ఎ ఎపిడి వై సత్యం నాయుడు, డీపీఎం హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత



## 1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం

## తాగునీరు, కల్వర్టులు, శ్మశాన వాటికల రహదారులకు తక్షణ నిధులు

## రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు.. రూ.3.05 కోట్ల పనులకు శాంక్షన్

## పీజీఆర్ఎస్ ద్వారా ఏళ్ల నాటి భూ సమస్యలకు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల /ఆళ్లగడ్డ ,(కింగ్ )

ప్రజల నుండి స్వీకరించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, జాప్యానికి తావులేకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ 11 కల్వర్టులు, ఒక కాంపౌండ్ వాల్, ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు మొత్తం రూ.2.34 కోట్ల వ్యయంతో పరిపాలనా మంజూరులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.71 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), హౌసింగ్, రెవెన్యూ తదితర శాఖల పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మొత్తం 160 మంది లబ్ధిదారులకు సాంక్షన్ ఆర్డర్లు, ఎండార్స్మెంట్లు అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పూర్తి చేసిన పనులకు ఎండార్స్మెంట్లు, కొత్తగా మంజూరైన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం

గత మూడు వారాల్లో మొత్తం 1508 వినతులు అందగా, వాటిలో 857 సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన 651 వినతులు చట్టపరమైన అంశాలు, నిధుల కేటాయింపుల కారణంగా పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలకు కేవలం తాత్కాలిక పరిష్కారం కాకుండా తార్కిక ముగింపు ఇవ్వాలని సూచించారు.

పెండింగ్ సమస్యలపై మళ్లీ ప్రత్యేక సమావేశం

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ సమీక్షించేందుకు 15 రోజుల నుంచి నెల రోజుల్లోగా మరోసారి సమావేశం నిర్వహించి, అర్జీదారుల సమక్షంలోనే ఎండార్స్‌మెంట్లు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

త్రాగునీరు, ఆర్.ఓ ప్లాంట్లకు ప్రాధాన్యత

ప్రజల నుంచి ప్రధానంగా త్రాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించిన వినతులు అందాయని తెలిపారు. త్రాగునీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించి 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

శ్మశాన వాటికల రహదారులు, కల్వర్టులకు నిధుల మంజూరు

రైతులు పొలాలకు వెళ్లేందుకు అవసరమైన కల్వర్టుల నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు వెళ్లేందుకు దారి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్, అలాంటి సమస్యల పరిష్కారం కోసం 14 పనులకు తక్షణమే నిధులు మంజూరు చేశారు. పనులను వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు

గత మూడు వారాల్లో అందిన వినతుల మేరకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రెయిన్లకు సంబంధించిన అంచనాల విలువ రూ.7 కోట్లుగా ఉందన్నారు. ఈ వారం వచ్చిన ప్రతిపాదనలను కలుపుకుని సుమారు రూ.10 కోట్ల పనులకు 'పల్లె పండుగ–3.0'లో భాగంగా అంచనాలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.3.05 కోట్ల విలువైన పనులకు శాంక్షన్ జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. డబ్ల్యూ.కొత్తపల్లి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ, భూ రికార్డుల సమస్యలకు పరిష్కారం

రెవెన్యూ, సర్వే, భూ రికార్డులకు సంబంధించిన దాదాపు 50 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అర్హులైన రైతులకు వారి భూములను అప్పగించడం ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. దీంతో రైతుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారి భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించగలిగామని కలెక్టర్ వెల్లడించారు.

ఇనామ్–2 పట్టా సమస్యలకు చెక్.. రైతుల్లో హర్షం

దీవెనపెంట గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న 'ఇనామ్–2 పట్టా' సమస్యను అధికారులు పరిష్కరించి వన్–బి, అడంగల్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. తొమ్మిది మంది రైతులకు సంబంధించిన భూ రికార్డుల సమస్యలు పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

పీజీఆర్ఎస్ ద్వారా 14 రోజుల్లో పరిష్కారం

నేలపాడు గ్రామానికి చెందిన చిట్టేపూర్ రాము మునిరెడ్డి మ్యుటేషన్ దరఖాస్తును కేవలం 15 రోజుల్లో పూర్తి చేసి ఆమోదం తెలిపారు. గత 6–7 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు పీజీఆర్ఎస్ ద్వారా కేవలం 14 రోజుల్లోనే పరిష్కారమై వన్–బి, అడంగల్ పత్రాలు పొందగలిగామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

లబ్ధిదారుల కృతజ్ఞతలు

జమ్ములదిన్నె గ్రామానికి చెందిన గురుం విజయరాజు, మద్దూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తదితరులు తమ గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు నాలుగు వారాల వ్యవధిలోనే పరిష్కారం లభించిందని పేర్కొంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

## ఆసక్తి గల పారిశ్రామికవేత్తలను గుర్తించి ప్రోత్సహించండి

## జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల ,(కింగ్ )

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి, సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక పథకాల ద్వారా వ్యాపారాలపై ఆసక్తి కలిగిన యువత, మహిళలు, పారిశ్రామికవేత్తలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌హో జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (గ్రావీఖీవీజు), జిల్లా ఆయిల్ సీడ్ మిషన్ (ఋూవీ) కార్యక్రమాల అమలుపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మామిడి, అరటి వంటి ఉద్యాన పంటల సాగు అధికంగా ఉన్నందున, వాటికి విలువ ఆధారిత ప్రాసెసింగ్ (వాల్యూ యాడిషన్) చేపట్టడం ద్వారా రైతులు, పారిశ్రామికవేత్తలు మరింత ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం ద్వారా మరింత మంది యువ పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే అవకాశముందని కలెక్టర్ అన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డీఆర్‌పీలకు 50 యూనిట్ల లక్ష్యాన్ని నిర్దేశించామని, ఇప్పటివరకు 8 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన రుణాల మంజూరులో బ్యాంకర్లు సానుకూలంగా వ్యవహరించి పూర్తి సహకారం అందించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం)ను ఆదేశించారు.

జిల్లాలో నూనెగింజల పంటల సాగును విస్తరించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ సీడ్ పంటల సాగుపై ఆసక్తి ఉన్న రైతులను రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఆయా పంటల మార్కెటింగ్, విక్రయాల విషయంలో కూడా రైతులకు అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, మెప్మా పీడీ వెంకటదాసు, మత్స్యశాఖ అధికారి హీరానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి గోవిందనాయక్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహబూబ్ బాషా, సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాల మేరకు నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ దుకాణాల బహిరంగ వేలం

## పూర్తి పారదర్శకంగా మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం ప్రక్రియ

## వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు

నంద్యాల ,(కింగ్ )

నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు ప్రాంగణంలోని 1 నుండి 10 నంబర్ గల దుకాణాలు (షాపులు) మరియు ఒక గోదామును బహిరంగ వేలం ద్వారా అద్దెకు ఇవ్వనున్నట్లు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తెలిపారు.

ఈ సందర్భంగా నంద్యాల టెక్కె మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ గత నెల 31 వ తేదీన వేలానికి సంబంధించిన టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేదీ, ఉదయం 11:00 గంటలకు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం ఒక్కో షాపు (రూమ్) ప్రారంభ ధర రూ. 5,280/– గాను, అలాగే 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము ప్రారంభ ధర 32,770/– గాను నిర్ణయించబడిందని . వేలంలో దీనికంటే ఎక్కువ పాడుకున్న వారికి కేటాయిస్తామని తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు అప్లికేషన్ ఫీజు కింద రూ. 1,000/– మరియు డిపాజిట్ (ఈఎండీ) కింద రూ. 5,000/– చెల్లించాల్సి ఉంటుందని . ఒకవేళ వేలం పాట దక్కని యెడల సదరు డిపాజిట్ సొమ్మును 4 రోజుల్లోగా తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలిపారు . గతంలో ఈ దుకాణాల్లో వ్యాపారం నిర్వహించిన శిల్పా సహకార్ మరియు నంది రైతు సమాఖ్య సంస్థల ప్రతినిధులు ఈ వేలం ప్రక్రియపై గౌరవ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని . దీనిపై సుదీర్ఘ విచారణ అనంతరం హైకోర్టు స్పష్టమైన తీర్పునిస్తూ... మార్కెట్ యార్డ్ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించుకోవచ్చని ఆదేశించిందని తెలిపారు . అంతేకాకుండా సదరు పాత సంస్థలు కూడా సాధారణ ప్రజలతో పాటు ఈ బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని కోర్టు స్పష్టం చేసిందన్నారు. నిన్న మధ్యాహ్నం సదరు సంస్థలు హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయగా, కోర్టు దానిని పూర్తిగా తిరస్కరించిందని, వేలం నిర్వహణకు ఎటువంటి అభ్యంతరాలు లేవని చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తెలిపారు.

చైర్మన్ విజ్ఞప్తి: ఈ బహిరంగ వేలం పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందని చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తెలిపారు. నంద్యాల పట్టణంలోని చిరువ్యాపారులు, పండ్ల వ్యాపారులు మరియు ఆసక్తి గల వ్యాపారస్తులు ఎవరైనా ఈ వేలంలో పాల్గొనవచ్చని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కోర్టు ఆదేశాల ప్రకారం ప్రస్తుత శిల్పా సహకార్ మరియు నంది రైతు సమాఖ్య ప్రతినిధులు కూడా ఈ వేలంలో పాల్గొని సహకరించాల్సిందిగా మార్కెట్ కమిటీ తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి నియంత్రణపై ప్రత్యక నిఘా

## జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.

## 5 నెలల్లో 8 కేసులు, 23 మంది అరెస్ట్, 23.193 కేజీల గంజాయి సీజ్.

## యువత భవిష్యత్తును నాశనం చేస్తే కఠిన చర్యలు.

## జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

క్రైమ్ న్యూస్ నంద్యాల ,(కింగ్ )

నంద్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే గత కొన్ని నెలలుగా విస్తృత తనిఖీలు చేపడుతున్నామని,పాతనేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం ద్వారా ఈ ఏడాది జనవరి నెల నుండి మే నెల వరకు (గడిచిన ఐదు నెలల్లో) సాధించిన పురోగతిని ఆయన వెల్లడించారు.

స్కూల్ ,కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

గంజాయిని అణచివేయడంతో పాటు, యువత దీని బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎస్పీ గారు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలోని వివిధ కళాశాలల్లో,ముఖ్యమైన ప్రాంతాలలో విద్యార్థులకు,ప్రజలకు గంజాయి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.





యువత తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకూడదనే ఉద్దేశంతోనే ఈ చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

జనవరి నుండి మే నెల వరకు (గడిచిన ఐదు నెలల్లో) జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలను ఎస్పీ గారు వెల్లడించారు:

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దోపిడీపై మౌనం వహిస్తున్న డీఈఓ సుధాకర్ - ఎస్ఎఫ్ఐ

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప

ఎమ్మిగనూరు,(కింగ్ )




కర్నూలు జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ స్పందించకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులోని స్థానిక సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రాము అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీ కో కన్వీనర్ శాంతిరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ, పాఠ్యపుస్తకాల నుండి విద్యార్థుల కాళ్లకు ధరించే షూస్ వరకు అన్నింటినీ బలవంతంగా విక్రయిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నాయని ఆరోపించారు. విద్యా హక్కు చట్టాన్ని, ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. గతంలో నుంచే పనిచేస్తున్న ఉపాధ్యాయులను సైతం వేధిస్తూ, ఉద్యోగంలో కొనసాగాలంటే పరీక్షలు రాయాలని షరతులు విధించడం అమానుషమన్నారు. ఉపాధ్యాయులకే పరీక్షలు నిర్వహించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. అలాగే వేసవి సెలవుల్లో విద్యార్థులకు విశ్రాంతి కల్పించాల్సిన సమయంలో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారిని కలుద్దామంటే కనిపించడం లేదని, కనీసం ఫోన్ చేసినా స్పందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో విద్యాశాఖ ఉందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల దోపిడీపై వెంటనే ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి దేవాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీ బేసిన్ గ్యాస్ పెట్రోల్ 50% మన రాష్ట్రానికి ఇవ్వాలి- సిఐటియు

## నిరసన తెలియజేస్తున్న ఆటో కార్మికులు

ఎమ్మిగనూరు,(కింగ్ )







కేజీబీసన్ గ్యాస్ పెట్రోల్ నిక్షేపాలు 50 శాతం మన రాష్ట్రానికి కేటాయించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని పట్టణ కేంద్రంలో తారకరామా కాయగూరలు మార్కెట్ దగ్గర ఆటోలో రాళ్లతో కట్టి ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ దేశాలలో యుద్ధం జరిగితే భారతదేశంలో పెట్రోల్ గాని డీజిల్ గాని గ్యాస్ పైన గాని ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించిన సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రకటించారు. అయితే నేను నేడు పెట్రోల్ పై 20 రూపాయలు డీజిల్ పై ఎనిమిది రూపాయలు గ్యాస్ పై వంద రూపాయలు చార్జీలు పెంచి కోట్లాది రూపాయలు కార్పొరేట్ల సంస్థలకు ఎన్డీఏ ప్రభుత్వం దోచిపెడుతుందన్నారు. ప్రజల నుండి రవాణా రంగ కార్మికుల నుండి దౌర్జన్యంగా అన్యాయంగా అక్రమంగా బిజెపి ప్రభుత్వం కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేజీ బేసిన్ గ్యాస్ పెట్రోలు డీజిల్ 50 శాతం మనకే రాష్ట్రానికి కేటాయించాలని పెంచిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు రద్దు చేయాలని కోరారు. భారతదేశం వికసిక్ భారత్ ప్రపంచంలోనే భారతదేశం వెలిగిపోతుందని అబద్ధాలు చెబుతూ ప్రజలను కార్మికులను మహిళలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని విమర్శించారు ప్రస్తుతం పెట్రోల్ ధర లీటరు 122 రూపాయలు డీజేలో 108 రూపాయలు గ్యాస్ వెయ్యి రూపాయలు పెంచడం జరిగిందన్నారు. ఇలా ప్రజల నుండి ఆర్థిక దోపిడి చేయడం సరైనది కాదని సిఐటియు నాయకులు తెలిపారు ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్య ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెనుకబడిన ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద వ్యవసాయ కూలీల మీద రైతుల పైన మహిళల పైన కార్మికుల పైన కోట్లాది రూపాయలు వసూలు చేయకుండా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచకుండా పార్లమెంట్లో కూటమి ప్రభుత్వం ప్రతినిధులు గళం విప్పాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు ఉరుకుంద సుధాకర్ ఉసేని అంజినప్ప మనోహర్ రాజు రామంజి బీరప్ప వీరేష్ దావీదు అంజి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలి:

## జూన్ 15 నుండి జూలై 14 వరకు ఇంటింటా సర్వే.

ఎసెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా విడుదల.

ఎవిధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు.

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.

అమలాపురం, ,(కింగ్ )






జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమాన్ని అత్యంత కచ్చితత్వంతో, విజయ వంతంగా నిర్వహించాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రాజోలు, పి. గన్నవరం, అమలాపురం, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బిఎల్ఓలతో నిర్వ హించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఎఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ బిఎల్ఓ లు మ్యాపింగ్ ఎక్సర్‌సైజ్‌పై సమగ్రమైన సాంకేతిక అవగాహనను ఈ శిక్షణ కార్యక్రమం ద్వా రా పెంపొందించుకొని, కచ్చితత్వంతో కూడిన మ్యాపింగ్ ప్రక్రియను రూపకల్పన చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన హెచ్చ రించారు.జూన్ 15 నుండి జూలై 14 వరకు బిఎల్ఓ లు క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే నిర్వహించాల్సి ఉం టుందన్నారు.సవరణల అనంతరం సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఆదేశాలు మేరకు బిఎల్ ఓలు 2002 నాటి ఎన్నికల జాబితాతో 2025 ఎన్నికల జాబితాను సరిపోల్చి మ్యా పింగ్ చేయాలన్నారు

ఎకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు, పిల్లల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోకి వచ్చేలా మ్యాపింగ్ చేయాలని స్పష్టం చేశారు.

ఎవలసదారుల వివరాల పైసమీక్షిస్తూ ఉపాధి, ఇతర కారణాల వల్ల వలసలు వెళ్లిన వారితో ఫోన్ ద్వారా సంప్రదించి, వారి వివరా లను సేకరించి తదనుగు ణంగా మ్యాపింగ్ చర్యలు చేపట్టాలన్నారు.ఎఅధికా రుల సమన్వయం తో

ఎజూన్ 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్ర మంపై ఇఆర్వోలు ఏఇఆ ర్వోలు బూత్ లెవెల్ అధికారులు ఎవరి స్థాయి లో వారు ప్రక్రియపై సమగ్రమైన అధ్యయనం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు.ఎఈ శిక్షణ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ స్వయంగా బిఎల్ఓలతో ముఖాముఖి మాట్లాడి, మ్యాపింగ్ ఎక్సర్‌సైజ్‌పై వారికి ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి లో అధికారులకు ఎదురవుతున్న పలు సాంకేతిక సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ శిక్షణను సద్వినియోగ పరచుకొని ప్రత్యేక సవరణ ప్రక్రియను మరింత జవా బుదారీతనంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు.

# ఆళ్లగడ్డలో 'అనంత అరణ్య'కు శ్రీకారం

పాఠశాలల్లో పచ్చని భవిష్యత్‌కు 'అనంత అరణ్య'

నెట్ జీరో క్యాంపస్‌ల దిశగా అనంత అరణ్య కార్యక్రమం

కోటకందుకూరులో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల /ఆళ్లగడ్డ ,(కింగ్ )





భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ – హెల్తీ క్యాంపస్'లుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపట్టిన 'అనంత అరణ్య' కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో కీలక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల ఆవరణలో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ (అనంత అరణ్య) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, అనంత అరణ్య వంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా పచ్చదనాన్ని విస్తరించాలని, ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

అనంత అరణ్య కార్యక్రమం కింద తొలి విడతలో జిల్లాలోని 50కి పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)తో పాటు ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో పాఠశాలల్లో మొక్కల పెంపకంతో పాటు సోక్‌పిట్లు, కంపోస్ట్ పిట్లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, కిచెన్ గార్డెన్లు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ – హెల్తీ క్యాంపస్'లుగా అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి సమాజంలో సుస్థిర మార్పుకు బాటలు వేయడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.,

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లాలో తొలి విడతగా 56 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ ఆళ్లగడ్డ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంపొందించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేసి విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

“This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.”